Department of English IIIT Basar organised second out reach programme in muthole on 6th, Dec, 2016.

The department got consent from 3 schools and 1 Govt. Junior College for out reach programme.

12 faculty members will be participating the programme.

a) Govt. Junior College - Mr. Satheesh, Ms. Lakuma Devi, Mr. Krushna Prasad
b) Ashram School - Mr. Vasanth, Mr. Sreenivas, Mr. Rajinkanth
c) Kasthurba Gandhi School (Girls) - Mrs. Manga, Mrs. Kavitha, Mr. A.Vijay Kumar
d) Z.P.H.S (Boys) - Mr.Venkateshwarlu, Prof. Dharma Raj, Mr. Shankar

The topics - Basic English, Basic Communication Skills, Introduction to Soft Skills, Enriching Vocabulary and Fluency, Tips and Techniques for writing 10th class annual exams (English Subject) etc...


REACH



# భయాన్ని వీడి ఇంగ్లిష్‌పై పట్టు సాధించాలి


ఆశ్రమ పాఠశాలలో అవగాహన కల్పిస్తున్న శంకర్

**ముథోల్** : విద్యార్థులు భయాన్ని వీడి ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని హెచ్‌వోడీ శంకర్ సూచించారు. మంగళవారం బాసర ట్రిపుల్ ఐటీ ఆధ్వర్యంలో ముథోల్‌లోని ఆశ్రమ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంగ్లిష్ భాషపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా వినాలన్నారు. భయం వీడి చదవడం, రాయడం సాధన చేస్తే ఇంగ్లిష్‌లో పరిజ్ఞానం పెంచుకోవచ్చన్నారు. ఇంగ్లిష్ భాషపై పట్టు సాధించే విధంగా విద్యార్థులకు మెలకువలు నేర్పారు. కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడు భోజరాం, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ అనీష్ ఫాతిమా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆంగ్ల విద్యపై అవగాహన

**ముథోల్ :** మండల కేంద్రమైన ముథోల్‌లోని ఆశ్రమ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఆంగ్లంపై పట్టు సా. దించేందుకు బాసర ట్రిపుల్‌ఐటీ వీసీ సత్యనారాయణా ప్రోత్సాహంతో ట్రిపుల్‌ఐటీ హెచ్‌వోడీ శంకర్, అధ్యాపకులు కృష్ణ ప్రసాద్, సతీశ్‌లు అవగాహన కల్పించారు. ఇష్టపడి కొద్దిపాటి మేలుకువలు పాటిస్తే ఆంగ్లంలో మంచి నైపుణ్యం సాధించవచ్చునని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు సలహా, సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆనీస్ ఫాతిమా, ప్రధానోపాధ్యాయులు భోజరాం, ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 07 December 2016
epaper.andhrajyothy.com//c/15171895

# విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కృష్ణ ప్రసాద్

ముథోల్ : బాసర ట్రిపుల్ ఐటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం ఆంగ్లంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటీ హెచ్‌వోడీ శంకర్, ఆంగ్ల అధ్యాపకులు కృష్ణ ప్రసాద్, సతీశ్‌లు విద్యార్థులకు ఆంగ్లపై మెలకువలు తెలియజేశారు. సులభమైన పద్ధతిలో ఆంగ్ల విద్యపై పాటు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమపాఠశాల ప్రధానోపాధ్యాయులు భోజరాం, జూనియర్ కళాశాల అధ్యాప కులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి
SAKSHI TELUGU DAILY
Wed, 07 December 2016
epaper.sakshi.com//c/15171791




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఆర్జీయూకేటీ అధ్యాపకుడు శంకర్‌రావు

# ఆంగ్లంపై పట్టుసాధిస్తే విజయం మీదే

**ముథోల్, న్యూస్‌టుడే:** ఆంగ్లంపై పట్టుసాధిస్తే విజయం మీ సొంతమవుతుందని బాసర ఆర్జీయూకేటీ ఆంగ్ల విభాగ పతి శంకర్‌రావు అన్నారు. ముథోల్‌లోని ఆశ్రమ, కస్తూర్బా గాంధీ, ఉన్నత పాఠశాలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు ఆంగ్ల భాషపై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆంగ్లం అంటే భయపడతారని.. అలాంటి భయాలను తొలగించడానికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు భోజన్న, సురేష్, జూనియర్ కళాశాల తాత్కాలిక ప్రిన్సిపల్ అనీస్ ఫాతిమా తదితరులున్నారు.